ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు దేశ వ్యాప్తంగా చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ దినోత్సవాన్ని ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. ఉడాన్ విజన్ కింద పౌర విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందని కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు తెలిపారు.

3. ఒడిశాలోని చాందీపూర్ సమగ్ర క్షిపణి పరీక్షా కేంద్రం నుండి మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-4ని విజయవంతంగా ప్రయోగించారు.

4. కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన తన్వి శర్మ మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో - తోటి క్రీడాకారిణి రక్షిత రామ్‌రాజ్‌తో తలపడనుంది.

**HANDLOOM DAY**

ఈరోజు దేశ వ్యాప్తంగా చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్ లో జరిగే ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంత్ కబీర్ హ్యాండ్లూమ్ అవార్డులు, జాతీయ చేనేత పురస్కారాలను ప్రదానం చేస్తారు. చేనేత కళాకారుల ప్రతిభ, నూతన ఆవిష్కరణలు, చేనేత సంప్రదాయాల పరిరక్షణకు వారు చేస్తున్న కృషికి గుర్తింపుగా మొత్తం 22 అవార్డులను అందజేస్తారు. మన దేశంలో సుమారు 35 లక్షల మందికి పైగా

చేనేత కార్మికులు జీవనోపాధి పొందుతున్నారు. వీరిలో డెబ్బై శాతానికి పైగా మహిళలే ఉన్నారు. వీరి సంక్షేమం , ఆర్థిక భద్రత లక్ష్యంగా కేంద్రం జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. చిన్న క్లస్టర్ల అభివృద్ధికి నిధులు అందించడంతో పాటు , కోట్ల రూపాయల వ్యయంతో పని షెడ్లు , ఆధునిక మగ్గాలు , ఎలక్ట్రానిక్ జకార్డ్ యంత్రాలను నేత కార్మికులకు అందుబాటులోకి తె చ్చింది. దీనివల్ల ఉత్పాదకత పెరగడంతో పాటు , రోజువారీ ఆదాయం కూడా మెరుగుపడుతోంది.

రుణ సదుపాయం విషయానికొస్తే, నేత ముద్ర పథకం కింద తక్కువ వడ్డీ రేటుతో వందల కోట్ల రూపాయల రుణాలు మంజూరవుతున్నాయి. కార్మికుల కుటుంబాలకు బీమా రక్షణ కల్పించేందుకు జీవన జ్యోతి , సురక్ష బీమా యోజనలు అమలవుతుండగా , వారి పిల్లల చదువుల కోసం ఏటా ఉపకార వేతనాలు కూడా అందుతున్నాయి.

ముడిసరకు రవాణా భారాన్ని తగ్గించేందుకు నూలుపై ధర రాయితీ ఇస్తుండగా , చేనేత ఉత్పత్తులపై పన్ను భారాన్ని కూడా గణనీయంగా తగ్గించారు. అలాగే , నేత కార్మికుల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో స్థానం కల్పించేందుకు డిజిటల్ వేదికల ద్వారా ప్రత్యక్ష విక్రయాలకు కొత్త మార్గాలు తెరుచుకుంటున్నాయి.

MS/RNU

**PM-HANDLOOM DAY**

ఈరోజు జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామంలో భాగంగా 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని , దీనిని పురస్కరించుకుని ఈ రోజన జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని మోదీ వీడియో సందేశంలో పేర్కొన్నారు. చేతితో వస్త్రాలను నేసే నేత కార్మికులు, కళాకారుల కుటుంబాను ఆదుకోవాలని, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణంలో వీరి పాత్ర కీలకమని తెలిపారు. భారతీయులంతా కనీసం ఒక్క చేనేత వస్తువునైనా కొనుగోలు చేసి, దానికి సంబంధించిన వీడియోను ప్రపంచ వ్యాప్తంగా పంచుకోవడం ద్వారా భారతీయ కళాకారుల ప్రతిభకు గుర్తింపు తీసుకురావాలని మోదీ కోరారు.

బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

**NSD**

**NAIDU AIRLINE REVIEW**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు విజయవాడలో అకాసా ఎయిర్, అలయన్స్ ఎయిర్ సీనియర్ నాయకత్వ బృందాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉడాన్ విజన్ కింద పౌర విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోందని , ప్రతి 45 రోజులకు ఒక కొత్త విమానాశ్రయం అందుబాటులోకి వస్తోందని మంత్రి తెలిపారు. విమానాల సంఖ్యను పెంచడం , కార్యకలాపాలను మెరుగుపరచడం , భద్రతా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ఈ సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేసి , వారికి మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు.

**NSD**

**DEFENCE - AGNI 4**

ఒడిశాలోని చాందీపూర్ సమగ్ర క్షిపణి పరీక్షా కేంద్రం నుండి మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-4ని విజయవంతంగా ప్రయోగించారు. ఈ ప్రయోగం క్షిపణికి సంబంధించిన అన్ని సాంకేతిక, కార్యాచరణ ప్రమాణాలను విజయవంతంగా నిరూపించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రయోగం దేశ వ్యూహాత్మక నిరోధక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో మరొక మైలురాయిగా నిలిచిందని పేర్కొంది. ఈ విజయవంతమైన ప్రయోగంపై వ్యూహాత్మక బలగాల కమాండ్, డిఆర్‌డిఓ లను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. అత్యాధునిక సాంకేతికతలతో దేశ రక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన సామాజిక మాధ్యమాల్లో స్పష్టం చేశారు.

**NSD**

**GOYAL- BRICS INDIA 2026**

జైపూర్‌లో జరుగుతున్న బ్రిక్స్ ఇండియా 2026 వాణిజ్య, పరిశ్రమల మంత్రుల సమావేశంలో భాగంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈజిప్ట్ , బ్రెజిల్ మంత్రులతో సమావేశమయ్యారు. ఈజిప్ట్ వాణిజ్య మంత్రి ఖాలెద్ హాషెమ్ అలీ మహేర్‌తో జరిగిన సమావేశంలో ఇరు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని విస్తరించడం , పరస్పర అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంపై చర్చించారు. అలాగే బ్రెజిల్ మంత్రి మార్సియో ఫెర్నాండో ఎలియాస్ రోసాతో సమావేశమై వ్యవసాయం , ఇంధనం, ఔషధ రంగాలలో ఉమ్మడి భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వాణిజ్య , పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చలు జరిపారు.

బైట్ ... పీయూష్ గోయల్

**NSD**

**JAISHANKAR - SINGAPORE**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ న్యూఢిల్లీలో సింగపూర్ విదేశాంగ మంత్రిత్వ శాఖ శాశ్వత కార్యదర్శి ల్యూక్ గోతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తయారీ రంగాలు, సాంకేతికత, ఆహార భద్రత, ఇంధన ప్రవాహాల వంటి నూతన అవకాశాలతో పాటు భారత్-సింగపూర్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. అలాగే విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ల్యూక్ గోతో సమావేశమై, భారత్-సింగపూర్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడం, ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై ఆలోచనలను పంచుకున్నారు.

**NSD**

**KOREA MASTERS BADMINTON**

దక్షిణ కొరియాలోని అసన్ నగరంలో జరుగుతున్న కొరియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన తన్వి శర్మ మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో - తోటి క్రీడాకారిణి రక్షిత రామ్‌రాజ్‌తో తలపడనుంది. ప్రిక్వార్టర్స్‌లో శ్రీయాన్షి వాలిశెట్టిని ఓడించి తన్వి క్వార్టర్స్‌కు చేరుకోగా, జపాన్‌కు చెందిన మనమి సుయిజుపై విజయం సాధించి రక్షిత క్వార్టర్‌కు చేరుకుంది . మరో మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో అశ్మిత చాలిహా , టాప్ సీడ్ జపాన్

క్రీడాకారిణి హీనా అకేచితో తలపడనుంది. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో భారత జోడీ పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ - కృష్ణప్రసాద్ గారగ జంట సెమీఫైనల్ బెర్త్ కోసం మలేషియాకు చెందిన మాన్ వెయి చాంగ్ - నో వ్యూయ్ యిక్ జోడీతో తలపడుతుంది.

**NSD**

**IMD – WEATHER**

ఉత్తరాఖండ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షం పడే అవకాశం ఉందుంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హర్యానా, చండీగఢ్, బీహార్, చత్తీసగఢ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఈశాన్య బారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, అండమాన్ నికోబార్ ద్వీపాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా ఆ శాఖ తెలిపింది. ఇక, జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, లక్ష్యద్వీప్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**SHUKLA MP-I 07.08.2026**

## PM-HANDLOOM DAY

Prime Minister Narendra Modi has urged every citizen to celebrate National Handloom Day today with enthusiasm and joy. Sharing a video message, Mr Modi said that on August 7, 1905, the Swadeshi Movement was launched as part of India's struggle for independence and people from all walks of life united and fought a historic battle against British rule. He encouraged people to support poor weaving families and artisans who create fabrics with their own hands. Further, Prime Minister highlighted the importance of strengthening these small and economically disadvantaged weaving families to build a self-reliant country. Mr Modi also appealed to the countrymen to purchase at least one handloom product, make a video about it, and share it across the country and the world so that the skill and craftsmanship of India's artisans receive global recognition. National Handloom Day is observed every year on the 7th of August to

commemorate the Swadeshi Movement launched on the same day in 1905.

**CB/PRIYA/0427**

**SHUKLA MP-I 07.08.2026**

**DEFENCE - AGNI 4**

India has successfully test-fired the medium-range ballistic missile Agni-4 from the Integrated Test Range at Chandipur in Odisha. The Defence Ministry said the launch validated all operational and technical parameters of the missile. The test was carried out under the aegis of the Strategic Forces Command. The Ministry added that the successful launch marks another milestone in strengthening the country's strategic deterrence capabilities. Defence Minister Rajnath Singh congratulated the Strategic Forces Command and DRDO on the successful mission. In a social media post, Defence Minister reaffirmed India’s commitment to defend the Nation with state of the art technologies.

**CB/ISHANI/PRIYA/0431**

**SANJIO EP I 6.8.26**

**JAISHANKAR - SINGAPORE**

External Affairs Minister Dr S Jaishankar met Permanent Secretary in Ministry of Foreign Affairs, Singapore, Luke Goh in New Delhi today. They discussed the close engagement between India and Singapore, especially new opportunities in manufacturing, technology, food security and energy flows. Foreign Secretary Vikram Misri also met Mr Luke Goh and exchanged views on advancing India-Singapore Comprehensive Strategic Partnership and regional and global developments.

**<><>Suparna/2050 hrs**

**SANJIO EP-I 06.08.2026**

**GOYAL- BRICS INDIA 2026**

Commerce and Industry Minister Piyush Goyal today met his Egyptian counterpart, Khaled Hashem Ali Maher on the sidelines of the Trade and Industry Ministers’ Meeting of BRICS India 2026 in Jaipur. In a social media post, Mr Goyal said that during the meeting they discussed expanding economic cooperation and exploring joint opportunities with strong complementarities and huge opportunities between both the nations. The Minister also held a meeting with Minister of Development, Industry, Trade and Services of Brazil, Márcio Fernando Elias Rosa on the same occasion. He informed that they deliberated on ways to further strengthen trade and economic partnership between India and Brazil and explored opportunities for cooperation in agriculture, energy, and pharmaceuticals.

The Minister also reaffirmed the shared commitment of both the countries to deepening the trade and investment partnership.

**<><>ARZOO/PRIYA/2100**

**S N DAS::SUSHMA NP-I 06.08.2026**

**NAIDU AIRLINE REVIEW**

Civil Aviation Minister K Ram Mohan Naidu Kinjarapu today reviewed the progress of Akasa Air and Alliance Air with their senior leadership teams. In a social media post, the Minister said India's civil aviation sector continues to expand under Prime Minister Narendra Modi's UDAN vision, with one new airport being added every 45 days and rising passenger demand making the country one of the world's most promising aviation markets. Mr. Naidu said the periodic review meetings aim to encourage airlines to expand fleet capacity, optimise operations and further enhance safety standards. He also emphasised the need to strengthen grievance redressal mechanisms with a passenger-centric approach to improve the overall passenger experience.

**<><>ISHANI/2255 HRS**

**SHUKLA MP-II 07.08.2026**

**KOREA MASTERS BADMINTON**

In Badminton, India's Tanvi Sharma will face her compatriot Rakshitha Ramraj in the women's singles quarterfinal of the Korea Masters in Asan today. Tanvi progressed to the quarterfinals after defeating fellow Indian Shriyanshi Valishetty in the pre-quarterfinals, while Rakshitha advanced to the quarterfinals after beating Japan's Manami Suizu. Meanwhile, Ashmita Chaliha will take on top seed Hina Akechi of Japan in another women singles quarterfinal. Ashmita progressed to the last eight with a dominant win over South Korea's Kim Min Ji. In the men's doubles quarterfinals, the Indian duo of Prithvi Krishnamurthy Roy and Krishna Prasad Garaga will face Malaysia's Man Wei Chong and Soh Wooi Yik for a place in the semifinals.

**RUPESH/PTI/0500**